కోలుకోలేని దెబ్బ

ప్రకృతి విపత్తులు సంభవించినపుడు పంటలు దెబ్బతింటున్నాయి. అందులో కొన్ని పంటలకు మాత్రమే బీమా వర్తిస్తున్నాయి. ఆర్థికంగా నష్టపోయిన రైతులు బీమా పరిహారంతో ఎంతోకొంత ఉపశమనం పొందుతుంటారు. అయితే కూరగాయలు సాగు చేసిన రైతులకు ఆ అవకాశం లేదు. ఈ పంటలను బీమా పరిధిలోకి తేలేదు. అతివృష్టి, అనావృష్టితో పంటలు నష్టపోయినపుడు కూరగాయల రైతులు కోలుకోలేకపోతున్నారు.

- కూరగాయల పంటలకు వర్తించని బీమా
- వెంటాడుతున్న ప్రకృతి విపత్తులు
- భారీగా నష్టపోతున్న బాధిత రైతులు
- బీమా వర్తింపజేయాలని వేడుకోలు


పోట్లమర్రిలో మిరప పంట


సంజీవపురంలో అధిక వర్షాలతో నష్టపోయిన టమాట పంట (ఫైల్)

బత్తలపల్లి: మార్కెట్లో కూరగాయలకు మంచి డిమాండ్ ఉంటోంది. ధరలు ఆశాజనకంగా ఉంటున్నాయి. సంప్రదాయ పంట వేరుశనగ సాగు చేసి నష్టపోయిన కొందరు రైతులు ప్రత్యామ్నాయంగా కూరగాయలసాగు వైపు దృష్టి మళ్లించారు. ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి, ధర్మవరం, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో ఏటా దాదాపు వెయ్యి హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో వంకాయ, బెండ, బీర, టమాట, చిక్కుడు, క్యారెట్, బీన్స్, మిరప తదితర కూరగాయల పంటలు పండిస్తున్నారు. ఈ పంటల సాగులోనూ నష్టాలు వస్తుంటాయి. అధిక వర్షాలు వల్ల పంటలు దెబ్బతినడం ఒక కారణమైతే.. పంటలకు తెగుళ్ల వ్యాప్తి చెందడం, మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లేకపోవడం మరో కారణం. పెట్టుబడులు తిరిగిరాని సమయంలో రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. పంటల బీమా సౌకర్యం ఉంటే కోలుకుని.. వ్యవసాయం కొనసాగించడానికి అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ప్రభుత్వం ఈ దిశగా ఆలోచించి బీమా వర్తింపజేయాలని ముక్త కంఠంతో వేడుకుంటున్నారు.

భారీగా పెట్టుబడులు

ఒక ఎకరాలో కూరగాయల సాగుకు రూ.30 వేల నుంచి రూ.లక్ష దాకా వరకు పెట్టుబడులు పెడుతున్నారు. బీర, కాకర కాయ పంటకు ఎకరాకు రూ.లక్ష వరకు ఖర్చు పెడుతున్నారు. టమాట పంటకు రూ.40 నుంచి రూ.50 వేలు, చౌడేకాయలకు రూ.50 వేలు, మిరప పంటకు రూ.40 వేలు, బెండకు రూ.50 వేలు, వంకాయకు రూ.40 వేలు, అనప పంటకు రూ.20 వేలు పెట్టుబడులు అవుతున్నాయి. పంటలు ఏదో కారణం చేత చేతికి అందకపోతే పెట్టిన పెట్టుబడులు రాక, చేసిన అప్పులు తీర్చలేక మరింత నష్టాలపాలవుతున్నట్లు రైతులు వాపోతున్నారు.

ధర్మవరం నియోజకవర్గంలో సాగైన కూరగాయల పంటల వివరాలు (ఎకరాల్లో)

పంట	ధర్మవరం	బత్తలపల్లి	తాడిమర్రి	ముదిగుబ్బ
టమాట	606	837	526	995
పచ్చి మిరప	47	24	26	20
మునక్కాయ	27	136	18	09
బెండ	74	15	61	14
బీర	14	15	03	02
చిక్కుడు	05	35	22	11
గోరుచిక్కుడు	26	07	23	16
దబ్బ చిక్కుడు	23	00	9	48
వంకాయ	08	06	07	07

రైతులకు భరోసా ఉంటుంది...



కూరగాయ పంటలు సాగు చేసే రైతు ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాల వల్లనో, గిట్టుబాటు ధర లేకనో, తెగుళ్ల కారణంగానో పంటలను నష్టపోతున్నారు. అదేవిధంగా మార్కెట్‌లో ధరలు ఉన్నపళంగా పడిపోతున్నాయి. తద్వారా రైతులు చాలా వరకు నష్టపోతున్నారు. కూరగాయ పంటలకు బీమా ఉంటే రైతులకు ఓ భరోసా ఉంటుంది.

– గుగిళ్ల గంగిరెడ్డి, రైతు, జ్వాలాపురం, బత్తలపల్లి మండలం

బీమా.. ప్రభుత్వ బాధ్యత



బీమా కల్పించటం ప్రభుత్వ బాధ్యత. బీమా ప్రతి పంటకూ అవసరం. కూరగాయల పంటకు కూడా బీమా ఇవ్వాలి. ప్రస్తుతం రైతు పరిస్థితి గాలిలో దీపంలా ఉంది. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంట చేతికి వస్తుందో లేదో తెలియని అయోమయ పరిస్థితి ఉంది.

– ప్రసాద్‌రెడ్డి, రైతు, కాటమకుంట, బత్తలపల్లి మండలం

కూరగాయల పంటకు బీమా లేదు..



కూరగాయల పంటకు ఎటువంటి బీమా లేదు. ధర్మవరం నియోజకవర్గంలో గల నాలుగు మండలాల్లో సుమారు 1000 హెక్టార్ల వరకు రైతులు కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. బీమా సదుపాయం ఉంటే రైతులకు ధీమా ఉండేది. అయితే ప్రకృతి వల్ల పంట నష్టపోతే నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుంది.

–అమరేశ్వరి, ఉద్యాన శాఖాధికారి, ధర్మవరం.

క్లుప్తంగా

బత్తలపల్లి ఎస్‌ఐగా సోమశేఖర్



బత్తలపల్లి: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా డి.సోమశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురంలో ఇంటలిజెన్స్ విభాగంలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్‌ఐ శ్రీనివాసులు ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఇసుక అక్రమ రవాణా, కర్ణాటక మద్యం, నిషేధిత గుట్కా రవాణాపైన ఉక్కుపాదం మోపుతామని ఎస్‌ఐ పేర్కొన్నారు. ఏఎస్‌ఐలు సోమశేఖర్‌మూర్తి, నాగరాజు, తిరుపాలు, సిబ్బంది నూతన ఎస్‌ఐకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నేలకూలిన ఇళ్ల పరిశీలన

కదిరి టౌన్: తుపాను కారణంగా కురిసిన వర్షాలతో పడిపోయిన ఇళ్లను తహసీల్దార్ మురళీకృష్ణ గురువారం పరిశీలించారు. పట్టణంలో రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన బుడగల హరిష్ బాబు, నరసమ్మ, కాళసముద్రంలో పక్కీరప్ప, సున్నపుగుట్ట తండాలో నాగమణి బాయ్, నీలాబాయ్, జ్యోతి, కదిరి కుంట్లపల్లిలో రమాదేవి, ఏటిగడ్డా తండాలో చిన్న మునేనాయక్, ఎగువపల్లిలో మల్లేం మలేశ్వరి ఇళ్లను పరిశీలించడంతోపాటు బాధితులతో వివరాలు సేకరించారు. ఆయన వెంట డీటీ ఈశ్వర్ ఉన్నారు.

ముదిగుబ్బ: ఇటీవల కురుస్తున్న వర్షాలకు బండ్లపల్లికి చెందిన వీరనారప్ప ఇల్లు గురువారం కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో సామగ్రి పూర్తిగా ధ్వంసమైంది. రెవెన్యూ సిబ్బంది నష్టాన్ని అంచనా వేశారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు


బ్యాంకును ప్రారంభిస్తున్న అధికారులు

ముదిగుబ్బ: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తామని బ్యాంకు ఆర్ఎం రమేష్, జనరల్ మేనేజర్ సంజీవప్ప పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతన భవనంలో బ్యాంక్ వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రైతులకు విరివిగా పంట రుణాలను మంజూరు చేస్తున్నామన్నారు. బ్యాంక్ సేవలను రైతులు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

తాడిమర్రి: ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కమతం కాటమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కుళ్లాయప్ప, మండలాధ్యక్షుడు బీ.లక్ష్మీనారాయణతో కలసి గురువారం ఆయన తహసీల్దార్ భాస్కర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. సంఘం నాయకులు పెద్దన్న, రాముడు, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పంక్చర్ షాపు దగ్ధం

కదిరి టౌన్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జీవిమాను సర్కిల్‌లోని రహమతీయ హోటల్ పక్కనున్న పంక్చర్ షాపు దగ్ధమైంది. గురువారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి షాపులో టైర్లు, ట్యూబ్‌లు, ఇతర పరికరాలు కాలిపోయాయి. ఘటనలో రూ.8 లక్షల దాకా నష్టం వాటిల్లినట్లు బాధితుడు సొహైల్ వాపోయాడు.

కదిరి అర్బన్: ఏటిగడ్డతండాలో గురువారం తెల్లవారుజామున మునేనాయక్ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఫ్రిజ్, దుస్తులు కాలిపోయాయి. ఘటనలో రూ.60 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

పంటసాగు వ్యయాన్ని తగ్గించుకోండి

అమడగూరు: రైతులు పంటసాగు వ్యయాన్ని తగ్గించుకోవాలని డాక్టర్ రవి, ఏడీఏ సత్యనారాయణ సూచించారు. గురువారం చెర్లోపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు పొలంలోకి వెళ్లి పంట నాణ్యతను పరిశీలించారు. అనంతరం రైతులతో పంట సాగు విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఏఓ సుమతి, వెంకటరమణాచారి, ఏఈఓ వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా గరుడోత్సవం


గరుడ వాహనంపై లక్ష్మీచెన్నకేశవస్వామి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం సాయంత్రం గరుడోత్సవాన్ని నిర్వహించారు. గరుడ వాహనంపై లక్ష్మీచెన్నకేశవ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. అన్నమయ్య సేవా మండలి సభ్యులు భక్తిపాటలతో అలరించారు. ఆలయ ఈఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు సద్వినియోగం చేసుకోండి


ధర్మవరం మండలం చింతలపల్లిలో సీసీరోడ్లకు భూమి పూజ చేస్తున్న అధికారులు

ధర్మవరం రూరల్: ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సాయి మనోహర్ కూలీలకు సూచించారు. గురువారం చింతలపల్లి, వసంతపురంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏపీఓ అనీల్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బత్తలపల్లి: ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఎంపీడీఓ నరసింహనాయుడు అన్నారు. గురువారం పోట్లమర్రి, దంపెట్ల, సంజీవపురం పంచాయతీల్లో సర్పంచు అక్కిం దామోదర్, చల్లా కరుణాకర్‌నాయుడు, కమతం వరలక్ష్మి అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమం చేపట్టారు. ఈఓఆర్డీ క్రిష్ణప్పతో కలిసి దంపెట్ల, పోట్లమర్రి పంచాయతీల్లో సీసీరోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.

కదిరి అర్బన్: కాలేపల్లిలో గురువారం ఉపాధి హామీ నిధులు రూ. 9 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి డ్వామా పీడీ విజయప్రసాద్ భూమిపూజ చేశారు. పీఆర్ డీఈ మధు, ఎంపీడీఓ పోలప్ప, ఏపీడీ రమేష్‌బాబు పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రాము, డీఎల్‌పీఓ అంజనప్ప జాబ్‌కార్డ్ దారులకు సూచించారు. ధనియానిచెరువు, వంకమద్ది పంచాయతీల్లో గురువారం రూ.34.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాలకు స్థానిక సర్పంచులు దిల్షాద్, ఈటి రాధ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఈఓపీఆర్డీ మాధవరెడ్డి, ఏపీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తాడిమర్రి: దాడితోట, చిల్లవారిపల్లిల్లో ఏపీఓ సంజీవరెడ్డి అధ్యక్షతన గురువారం పల్లె పండుగ కార్యక్రమం జరిగింది. చిల్లవారిపల్లిలో పండ్లతోటల పెంపకం, దాడితోటలో రహదారి నిర్మాణానికి ఎంపీడీఓ వెంకటరంగారావు భూమిపూజ చేశారు. సర్పంచులు పెద్దశివారెడ్డి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం అప్రమత్తంగా ఉండాలి


అధికారులతో చర్చిస్తున్న ఆర్డీఓ వెంకట సన్యాసి శర్మ

తనకల్లు: వర్షాలు పూర్తిగా తగ్గే వరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కదిరి ఆర్డీఓ వెంకట సన్యాసి శర్మ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీఓ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని ఏదైనా నష్టం వాటిల్లి ఉంటే పూర్తి వివరాలతో నివేదికలను తయారు చేయాలన్నారు. తనకల్లు, బాలసముద్రం రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు నెలల తరబడి నిల్వ ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని తహసీల్దార్ శోభ సువర్ణమ్మను ఆదేశించారు. భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఆర్ఐ మల్లికార్జున, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

కదిరి టౌన్: భారీ వర్షాల నేపథ్యంలో గురువారం పట్టణంలోని పుట్టమాను చెరువు, వంకలను కదిరి ఆర్డీఓ వెంకట సన్యాసి శర్మ పరిశీలించారు. మదనపల్లి రోడ్డులో మైనార్టీ ఫంక్షన్ హాల్ దగ్గర ఉన్న కల్వర్టును మూసివేయడాన్ని ఆర్డీఓ గుర్తించారు. కల్వర్టు మూసివేసిన వారితో చర్చితో వెంటనే మట్టిని తొలగించాలని ఆదేశించారు. ఎవరైనా వంకలు, వాగులు, చెరువులు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డీఓ హెచ్చరించారు. ఇరిగేషన్ ఈఈ గంగాధర్, డీఈ గంగాద్రి, తహసీల్దార్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

నూతన ఆర్ఎస్ఐగా వీరన్న


ఎస్పీకి పూల మొక్కను అందిస్తున్న నూతన ఆర్ఎస్ఐ వీరన్న

పుట్టపర్తి టౌన్: జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన ఆర్ఎస్ఐగా వీరన్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నంద్యాల జిల్లా నుంచి ఇక్కడికి వచ్చారు. ఈసందర్భంగా ఆయన ఎస్పీ రత్నను మార్యద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు. అంకితభావంతో పనిచేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆర్ఎస్ఐకు సూచించారు.

జానకిరామయ్య సేవలు మరువలేనివి


జానకిరామయ్య సమాధి వద్ద నివాళులర్పిస్తున్న రత్నాకర్ కుటుంబ సభ్యులు

పుట్టపర్తి రూరల్: సత్యసాయి బాబా సోదరుడు దివంగత జానకిరామయ్య సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తిలోని ఆర్‌వీ జానకిరామయ్య ఘాట్ వద్ద ఆయన 21వ వర్ధంతి సందర్భంగా ఆర్‌జె.రత్నాకర్ కుటుంబ సభ్యులు, రత్నాకరం వంశీయులు అభిమానులు, సాయి భక్తులు నివాళులర్పించారు. ఈసందర్భంగా సాయి భక్తులు, అభిమానులకు అన్న ప్రసాదాలు ,నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, కమిషనర్ ప్రహల్లాద్, డీఎస్పీ విజయ్ కుమార్, పుడా మాజీ చైర్మన్ కోటా సత్యనారాయణ, కడియాల సుధాకర్, కౌన్సిలర్ చెరువు భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ ఈశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోగిరి సువర్ణ, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి నాయకులు మాదవప్ప, కొండమరాజు, మహమ్మద్ రఫీ, లక్ష్మీపతి, కడప రాజ, తొట్ల గంగాధర్, సతీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శం


పెడపల్లిలో వాల్మీకి విగ్రహప్రతిష్టలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, వాల్మీకులు


బత్తలపల్లి: ఈదులముష్టూరులో బోనాలతో వెళ్తున్న వాల్మీకి మహిళలు


కదిరిలో రథాన్ని లాగుతున్న వాల్మీకులు

తాడిమర్రి: మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శమని ఎస్ఐ నాగస్వామి పేర్కొన్నారు. స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం సమీపంలో గురువారం వాల్మీకులు ఏర్పాటు చేసిన వాల్మీకి జయంతికి హాజరయ్యారు. మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు చింతకాయల రెడ్డెప్ప ఆధ్యక్షతన వాల్మీకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కుసుకుంట్లలో వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించారు.

పుట్టపర్తి అర్బన్: పెడపల్లి రామాలయం ఎదురుగా రూ.12 లక్షలతో నిర్మించిన ఆలయంలో గురువారం మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. రెస్కో మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తండ్రి దుద్దుకుంట వెంకటరామిరెడ్డి, ఎంపీపీ ఏవీరమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీనరసమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి కుటుంబాలకు చెందిన యువతులు జ్యోతులు సమర్పించారు. సర్పంచ్ మంగ్లీబాయి, మాజీ సర్పంచ్ చిత్తరంజన్‌రెడ్డి, వైస్ సర్పంచ్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు గంగాద్రి, యత్రాభాస్కర్ , మురళీధర్‌రెడ్డి, అక్కులప్ప, లక్ష్మీనారాయణ, గుట్టూరు నాగప్ప, మనోహర్, సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువులో వైఎస్సార్‌సీపీ నాయకులు వాల్మీకి విగ్రహం వద్ద ఆయన జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి రెడ్డెప్పరెడ్డి, వాల్మీకి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాల్మీకి శంకర్, ఉపసర్పంచ్ యుగంధర్, సచివాలయ కన్వీనర్ ఎల్లప్ప, బీసీసెల్ ఉపాధ్యక్షుడు ఆవుల అశోక్ పాల్గొన్నారు..

ధర్మవరం రూరల్: పోతుకుంట, బీసీ కాలనీ, ఏలుకుంట్ల, దర్శనమల, గొట్లూరులో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. అంతకు ముందు బైకు ర్యాలీ నిర్వహించారు.

తనకల్లు: కొక్కంటిక్రాస్‌లో గురువారం వాల్మీకీ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, టీడీపీ మండల కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, నాయకులు పీజీ మల్లికార్జున, సోంపాళ్యం నాగభూషణ, కేవీ రమణ, వేణు, శంకర్, మధు, జయచంద్ర, రామకృష్ణ, సోమశేఖర్ పాల్గొన్నారు.

గాండ్లపెంట: వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని వక్తలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను ఆ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆనంద్,శివకుమార్, ఆంజనేయులు, ఉత్తప్ప, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించారు. ఈదుల ముష్టూరు, అప్పరాచెరువు, రాఘవంపల్లి, మాల్యవంతం, ఉప్పర్లపల్లి, దంపెట్ల, పోట్లమర్రిలో వాల్మీకి జయంతి జరుపుకున్నారు.

ముదిగుబ్బ: మండలంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. రామకృష్ణ మండల్ వాల్మీకి సేవాదళ్ అధ్యక్షుడు బాలచంద్ర, జిల్లా కార్యదర్శి గుర్రం రామనారాయణ పాల్గొన్నారు.

కదిరి అర్బన్: ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. స్మిత హాజరై వాల్మీకి జీవిత విశేషాలను తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణంలో వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు నరసింహ, జోనల్ ఇన్‌చార్జ్ సాంబశివ, నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్, సత్యసాయి జిల్లా యూత్ అధ్యక్షుడు అంగజాల నరేష్, ధర్మవరం టౌన్ అధ్యక్షుడు బాచి, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.

కదిరి టౌన్: వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం వాల్మీకి చిత్రపటాన్ని రథంపై ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. ఎంపీడీఓ అంజినప్ప, వాల్మీకులు సంఘం నాయకులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: వాల్మీకి జయంతిని పురస్కరించుకున వాల్మీకి సంఘం బుక్కపట్నం వాల్మీకి ఆలయంలో మహర్షి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదానం చేపట్టారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పీంపీపీ శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, వాల్మీకి నేతలు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని న్యామద్దెల, ప్యాదిండి గ్రామాల్లో గురువారం వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. వాల్మీకులు ఐక్యతగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

ఇంటర్న్‌షిప్‌పై అవగాహన

కదిరి అర్బన్: స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 'ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకంపై' కళాశాల ప్రిన్సిపాల్ డా. స్మిత విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటర్న్‌షిప్ కోసం ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి 12 నెలల పాటు నెలకు రూ.5 వేలు అందజేస్తారన్నారు. 21నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న, ఐటీఐ,డిప్లొమా, బీఏ,బీఎస్సీ, బీకామ్, బీసీఏ, బీబీఏ, బీఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఉపాధ్యాయ శిక్షణ కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించాలి

పుట్టపర్తి అర్బన్: ఉపాధ్యాయ శిక్షణా తరగతులను ఆయా కాంప్లెక్స్‌స్థాయిలోనే నిర్వహించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈమేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. నంద్యాల, శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యాయులకు జ్ఞాన ప్రకాష్ పేరుతో 60 రోజుల పాటు జరిగే శిక్షణను దూరంగా ఉన్న హిందూపురంలో నిర్వహించడం సరికాదని పేర్కొన్నారు. జిల్లాలో ఏకోపాధ్యాయ పాఠశాలలు, మహిళలు, గర్భిణులు, చంటి పిల్లల తల్లులు, అనారోగ్యంతో ఉన్న ఉపాధ్యాయయులు ఉన్నారని తెలిపారు. ప్రకటించిన షెడ్యూల్‌ను రద్దు చేసి స్కూల్ కాంప్లెక్స్‌లో నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

21న జాబ్‌మేళా

కదిరి అర్బన్: స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. స్మిత తెలిపారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు జాబ్‌మేళాకు హాజరుకావచ్చన్నారు. వివరాలకు 9390176421 నంబరులో సంప్రదించాలని కోరారు.

ఉధృతంగా చిత్రావతి ప్రవాహం

ధర్మవరం రూరల్: ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు పోతులనాగేపల్లి వద్ద ఉన్న చిత్రావతి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో కనంపల్లి గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. నదిలోకి నీరు చేరడంతో నదీ పరివాహక ప్రాంతంలో వున్న బోరు బావుల్లో భూగర్భ జలం వృద్ధి చెందుతుందని రైతులు భావిస్తున్నారు. నదిలో ఉన్న నీరంతా ధర్మవరం చెరువులోకి చేరుతుండడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బత్తలపల్లి: మండలంలో బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం ఉదయం వరకు 31.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్ఓ డాక్టర్ కెవిఎస్ లక్ష్మీనరసింహశర్మ తెలిపారు. సంజీవపురం ఎస్సీ కాలనీలో వర్షం నీరు నిల్వ ఉండి స్థానికులు ఇబ్బందిపడ్డారు.

కదిరిలో భారీ వర్షం

కదిరి టౌన్: పట్టణంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వలీసాబ్ రోడ్డు, కంచుకోట, వేమారెడ్డి సర్కిల్, రాధాక్రిష్ణ వీధి, గంగిరెడ్డి పల్లి కాలనీ, వాణివీధి, చౌక్ బజారు, శివాలయం వీధి, రాజేంద్ర ప్రసాద్ వీధి, అమీన్‌నగర్, అజంతా టాకీస్, దేవలం బజారు రోడ్లన్నీ జలమయమయ్యాయి.

పుట్టపర్తి రూరల్: తుపాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు చిత్రావతి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. చిత్రావతి నదిపై నిర్మించిన నిర్మించిన చెక్ డ్యాములు జలకళ సంతరించుకున్నాయి. సాహెబ్ చెరువు, ఎనుములపల్లి చెరువు పూర్తిగా నిండిపోయాయి.


పోతులనాగేపల్లి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న చిత్రావతి నది


పుట్టపర్తిలో పొంగిపొర్లుతున్న చెక్ డ్యాం

చెన్నేకొత్తపల్లి: భారీవర్షాల కారణంగా గురువారం చిత్రావతి, వంగేపేరు ఉధృతంగా ప్రవహించాయి. చెన్నేకొత్తపల్లి ఎస్ఐ సత్యనారాయణ, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ శివశంకరప్ప తదితరులు ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ధర్మవరం పుట్టపర్తి రహదారిపై వంగేపేరు ప్రవాహంతో వాహనాల రాకపోకలు కొద్దిసేపు ఆగిపోయాయి. ధర్మవరం ఆర్డీఓ మహేష్ చిత్రావతి ప్రవాహాన్ని పరిశీలించారు.